# India-Canada Strategic Dialogue

February 06, 2023

## భారత్-కెనడా వ్యూహాత్మక చర్చలు

ఫిబ్రవరి 06, 2023

1. కెనడా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి గౌరవనీయ Ms.మెలానీ జోలీ భారత్‌లో పర్యటిస్తున్న సందర్భంగా కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ నేడు ఆమెతో కలిసి భారత్-కెనడా వ్యూహాత్మక చర్చలకు కో-చెయిర్‌గా వ్యవహరించారు.

2. ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, పెరుగుతున్న ఆర్థిక సంబంధాలు, భద్రతపరమైన సహకారం, విద్యార్థులు మరియు వృత్తి నిపుణుల మొబిలిటీ మరియు ప్రజల మధ్య పటిష్టమైన సంబంధాల దన్ను గల ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని ఇరువురు మంత్రులు సమీక్షించారు.

3. వివిధ రంగాల్లో మరింతగా కలిసి పనిచేయడంపై, అలాగే ఎర్లీ ప్రోగ్రెస్ ట్రేడ్ అగ్రిమెంటు (ఈపీటీఏ)పై ఇరు పక్షాలు ఆసక్తి వ్యక్తం చేశాయి.

4. స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో-పసిఫిక్ సాధనపై ఇరు దేశాలకు ఉమ్మడి లక్ష్యాలు ఉన్న నేపథ్యంలో కెనడా నిర్దిష్టంగా ఇండో-పసిఫిక్ వ్యూహాన్ని ప్రకటించడాన్ని భారత్ స్వాగతించింది.

5. జీ20కి భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో భారత్ ప్రాధాన్యతల గురించి ఈఏఎం మరియు కెనడామంత్రి జోలీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఇది విజయవంతమయ్యేలా చూసేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

6. భారత్ పొరుగు దేశాలు, ఉక్రెయిన్, ఐక్యరాజ్య సమితిలో పరస్పర సహకారం సహా పలు సమకాలీన ప్రాంతీయ, అంతర్జాతీయ మరియు బహుళపక్ష అంశాలపై కూడా ఇరువురు మంత్రులు చర్చించారు.

7. అర్థవంతమైన చర్చలతో సమావేశం సాగింది. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 06, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.